ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

ఆదివారం 17 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm

## 11 ఏళ్లలో ప్రధాని మోదీ ఏం చేశారు?

రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్నారు? ఎన్ని ఇచ్చారు?

సీఎం రేవంత్ రెడ్డి

ముంబై : 11 ఏళ్లలో ప్రధాని మోదీ ఏం చేశారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న ప్రధాని .. ఎన్ని ఇచ్చారని అడిగారు. రైతులకు ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ సైతం ఏమైందని నిలదీశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి చోటు లేదన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తామన్న హామీ ఏమైందన్నారు.

ఆంధ్ర.. పీర్ దర్గాలో

## ఏఆర్ రహమాన్



కడప : కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాల్లో ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రహమాన్ తన కుటుంబసభ్యులతో కలిసి వచ్చారు. గంధోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించారు. ముందస్తుగానే అధికారులు చేరుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. యేటా నిర్వహించే కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలి వస్తారు.

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

# పటాపంచలు

### మేడిగడ్డ కుంగి నీరు నిల్వ చేసే పరిస్థితి లేదన్నారు

అయినా రికార్డు స్థాయిలో ధాన్యం పడటంపై హర్షం

తెలంగాణ రైతు దేశానికి గర్వకారణం

ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



హైదరాబాద్ : కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరి సాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైందని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి.. నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయిందన్నారు. ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయక పోయినా కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ రైతుల ఘనత అన్నారు. రైతుల శ్రమ, చెమట, కష్టం ఫలితం అన్నారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం అని అన్నారు. ఈ ఘనత సాధించిన ప్రతీ రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు.

## ఘరానా మోసం




కొంపల్లి ప్రైమ్ ఏరియాలో భారతీ బిల్డర్స్ వెంచర్

450 మంది నుంచి రూ. 80 కోట్లు వసూలు

ఇప్పటి వరకు ల్యాండ్ రిజిస్ట్రేషన్ కాలేదన్న బాధితులు

న్యాయం చేయాలని ఆందోళన

హైదరాబాద్ : ప్రీలాంచ్ పేరుతో మరో మోసం వెలుగులోకి వచ్చింది. బంజారాహిల్స్ లోటస్పాండ్ లో ఉన్న కొంపల్లి వెంచర్ భారతి బిల్డర్ బాధితులు రోడ్డెక్కారు తమకు న్యాయం చేయాలంటూ ఫైనాన్షియర్ సునిల్ కుమార్ అహుజ ఎదుట ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేసి అహుజపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంపల్లిలోని ప్రైమ్ ఏరియాలో ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో భారతీ బిల్డర్స్ వద్ద ల్యాండ్ కొనుగోలు కోసం తామంతా డబ్బులు కట్టామని వాపోయారు. 450 వినియోగదారుల పొట్టగొట్టి రూ. 250 కోట్ల ల్యాండ్ ఫ్రీగా కొట్టేద్దామని భారతీ బిల్డర్స్ చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకు ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. నాలుగేళ్లుగా తిప్పుకుంటున్నారని అన్నారు. ఒక్కొక్కరి నుంచి రూ. 40 లక్షల వరకు వసూలు చేసినట్లు చెబుతున్నారు. మొత్తంగా రూ. 80 కోట్లు వసూలు చేసిందన్నారు. ఈ విషయమై పేట్ బషీర్బాగ్ పీఎస్లో, సీసీఎస్లోను ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదన్నారు. అధికారులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు

## ఫిర్యాదు?

రేపు కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ ను కలవనున్న లగచర్ల బాధితులు

న్యూఢిల్లీ : జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు లగచర్ల బాధితులు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి వారు ఆదివారం ఉదయం ఢిల్లీ వెళ్లారు. సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలవనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్, పోలీసులపై ఫిర్యాదు చేయనున్నారు. శనివారం లగచర్ల బాధితులు హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కలిశారు. లగచర్ల ఫార్మా బాధితులు తమ న్యాయ పోరాటాన్ని ఉధృతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు.

## ఖమ్మం మెడికల్ కాలేజీలో ర్యాగింగ్

సోషల్ మీడియాలో విషయం వెలుగులోకి

ఖమ్మం : ఖమ్మ వైద్య కళాశాలలో ర్యాగింగ్ కలకలం రేపింది. ఫస్ట్ ఇయర్ విద్యార్థికి అసిస్టెంట్ ప్రొఫెసర్ గుండు గీయించారు. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విషయం సోషల్ మీడియాలో రావడంతో బయట పడింది. దీనికి కారణమైన ప్రొఫెసర్ బదిలీ చేసినట్లుగా తెలుస్తోంది. ఈనెల 12 జరిగిన ఘటన ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా దాచేందుకు ప్రిన్సిపాల్ ప్రయత్నించినట్లు ఆరోపణలు న్నాయి. యాంటీ ర్యాగింగ్ కమిటీ ఇన్చార్జి బాధ్యతల నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ ను తొలగించారు. ఈనెల 12న జుట్టు కొత్త తరహాలో ఉండేలా విద్యార్థి కటింగ్ చేయించుకున్నాడు. విద్యార్థుల ర్యాగింగ్తో కటింగ్ సరిచేయించుకున్నాడు.

ఇజ్రాయెల్ ప్రధాని ఇంటిపై

## బాంబుదాడి



ఇజ్రాయెల్ ప్రధాని ఇంటిపై బాంబు దాడి

రెండు ఫ్లాష్ బాంబులతో భారీగా మంటలు

నెతన్యాహు, కుటుంబసభ్యులు లేకపోవడంతో తప్పిన పెనుప్రమాదం

జెరూసలెం : ఇజ్రాయెల్ ప్రధాని ఇంటిపై బాంబు దాడి జరిగింది. సిజేరియా పట్టణంలోని నెతన్యాహు ఇంటిపై రెండు ఫ్లాష్ బాంబులతో దాడి జరగడంతో భారీ స్థాయిలో మంటలు చెలరేగాయి. ఘటన సమయంలో నెతన్యాహు, ఆయన కుటుంబసభ్యులు ఇంట్లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ బాంబు దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. త్వరితగతిన దర్యాప్తు చేయాలని దేశాధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ దాడిపై న్యాయశాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని టెలీ అవీవ్ రక్షణ మంత్రి కాట్జ్ ఎక్స్‌లో కోరారు. ప్రధాని నివాసంపై జరిగిన దాడిలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేవని అధికారులు వెల్లడించారు.

## మిస్ యూనివర్స్‌గా విక్టోరియా కెజార్ హెల్విగ్



ప్రపంచవ్యాప్తంగా అందాల పోటీల్లో మిస్ యూనివర్స్‌కు పోటీల్లో డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలుపొందారు. విశ్వ సుందరి కిరీటాన్ని అందుకున్నారు.

మెక్సికో వేదికగా ఈ పోటీలు జరిగాయి. 125 మంది పోటీ పడగా 21 ఏళ్ల విక్టోరియా కెజార్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా, మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్ ట్రాన్ మొదటి, రెండో రన్నరప్‌లుగా నిలిచారు. ఈమేరకు మిస్ యూనివర్స్ 2023 షెన్నిస్ పలాసియోస్ విజేతకు కిరీటాన్ని అందజేశారు. "కొత్త శకం మొదలైంది. 73వ విశ్వ సుందరిగా గెలుపొందినందుకు అభినందనలు. ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో స్ఫూర్తి నింపేలా మీ ప్రయాణం సాగాలని కోరుకుంటున్నాం" అని మిస్ యూనివర్స్ టీమ్ పేర్కొంది. ఆమెకు ఫ్యాషన్ ప్రియులు అభినందనలు తెలిపారు. మరోవైపు, ఈ పోటీల్లో భా... తరఫున రియా సింఘా పాల్గొన్నారు. టాప్ 5లోనూ ఆమె ని... వలేకపోయారు.

**డెన్మార్క్ భామ**

విశ్వ సుందరి కిరీటాన్ని అందుకున్న తొలి డెన్మార్క్ భామ విక్టోరియానే. 2004లో సోబోర్గ్‌లో జన్మించిన ఆమె బిజినెస్ అండ్ మార్కెటింగ్‌లో డిగ్రీ పొందారు. వ్యాపారవేత్తగా మారారు. డ్యాన్సులోనూ శిక్షణ తీసుకున్నారు. మానసిక ఆరోగ్యం, మూగ జీవాల సంరక్షణ వంటి విషయాలపై పోరాటం చేస్తున్నారు. అందాల పోటీల్లోకి అడుగుపెట్టాలనే ఉద్దేశంతో మోడలింగ్‌లోకి వచ్చారు. మిస్ డెన్మార్క్‌గా తొలిసారి విజయాన్ని అందుకున్నారు. 2022లో జరిగిన మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీల్లో టాప్ 20లో నిలిచి అందరి దృష్టిల్లో పడ్డారు.